వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం 11 మార్చి 2026



## సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

శేరిలింగంపల్లి, మార్చి 10 (వాయిస్ టుడే): సామాజిక సంస్కర్త, మహిళా విద్యకు మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజు నాయక్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా విద్యాభివృద్ధి కోసం చేసిన విశేష సేవలను స్మరించుకున్నారు. మహిళలు విద్య ద్వారా సాధికారత పొందాలని, సమాజ అభివృద్ధికి ముందుండాలని ఆమె చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఈ.రాజు, గడ్డం శ్రీకాంత్, పి. మహేష్, కిరణ్, కొండల్, రమణ యాదవ్, విజయ్, మహేష్, సాయి, శ్రీనాథ్, విలాష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి, మార్చి 10 (వాయిస్ టుడే): మదినగూడ లోనీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షిక కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ, "లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాననీ అన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నట్టు ఆయన తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని, భక్తి భావం సమాజంలో ఐక్యతను పెంచుతుంది అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గౌతమ్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నేతాజీ నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు : పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండల్‌గూడ నేతాజీనగర్ ఖాజా గారిబే నవాజ్ మసీద్ నందు మంగళవారం సాయంత్రం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నాగ మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, జబ్బర్, షాబుద్దీన్ , అక్రమ్, యాసిన్, సోహియల్, గోరి, పద్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.



# మహిళా క్రీడోత్సవాలను లాంఛనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని రెండు రోజులపాటు నియోజకవర్గ స్థాయి మహిళా క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని.. మార్చి 12వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వేలాదిమంది మహిళలతో మహిళా దినోత్సవ వేడుకలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు నాగేశ్వరరావు, రాములు, సుధాకర్, సిఐ వినాయక్ రెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, మహిళ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలిప్పిస్తానంటూ.. రూ.47.20 లక్షల మోసం

నిజాంపేట: ఉద్యోగాల పేరుతో పలువురిని మోసగించి రూ.47.20 లక్షలు దండుకున్నారు. బాధితుల ఫిర్యాదుతో బాచుపల్లి పోలీసులు ప్రధాన సూత్రధారిని అరెస్ట్ చేశారు. ఎస్సై రాజశేఖర్ తెలిపిన ప్రకారం.. నిజాంపేటకు చెందిన కాసుల జగదీశ్ ఉద్యోగాన్వేషణలో ఉన్న సమయంలో జగిత్యాల జిల్లా కోరుట్ల గ్రామానికి చెందిన జక్కుల అజయ్‌తో పరిచయం ఏర్పడింది. అప్పటికే అజయ్ మరో ఇద్దరు కొండాజీ శ్రావణి, ఎస్.సద్గుణలతో కలిసి ముఠాగా ఏర్పడి ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలిప్పిస్తామని నిరుద్యోగులను నమ్మించి అందినకాడికి దండుకుంటున్నారు. జగదీశ్ ఆ ముగ్గురిని నమ్మి తనకు ఉద్యోగం కావాలని అడిగాడు. అందుకు రూ.20వేల నుంచి రూ.90 వేల దాకా అడగడంతో బాధితుడితో మరో కొంతమంది నిరుద్యోగులు కలిసి మొత్తం రూ.47.20 లక్షలను వారికి చెల్లించారు. అయినా ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన జగదీశ్ గతనెల 14న పోలీసులను ఆశ్రయించాడు. విచారణ చేపట్టిన పోలీసులు ప్రధాన నిందితుడైన అజయ్‌ను మంగళవారం అరెస్ట్ చేశారు. మిగతా ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. అయితే ముగ్గురు ముఠా సభ్యులు మొత్తం 137 మందిని మోసగించినట్లు పేర్కొన్నారు.

## క్రెడిట్‌కార్డు లిమిట్ పెంచుతామని రూ.3.04 లక్షలు ఖాళీ

నారాయణగూడ: క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని రూ.3.04 లక్షలు కొట్టేశారంటూ ఓ బాధితుడు సైబర్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. యాకుత్‌పురకు చెందిన ప్రైవేటు ఉద్యోగికి ఒక గుర్తుతెలియని వ్యక్తి వాట్సాప్ కాల్ చేసి బ్యాంక్ ఉద్యోగినని, మీ అమెరికన్ ఎక్స్‌ప్రెస్ క్రెడిట్ కార్డు లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచుతామని చెప్పాడు. లింక్ పంపించి వివరాలు పొందుపర్చాలని సూచించాడు. బాధితుడు ఆ లింక్ తెరిచి తన రెండు క్రెడిట్ కార్డుల వివరాలు పొందుపరిచాడు. కొద్దిసేపటికే అతని మొబైల్ పనిచేయడం మానేసింది. అతడి క్రెడిట్ కార్డుల నుంచి రూ.3.04 లక్షలు డెబిట్ అయినట్లు సందేశాలు వచ్చాయి.

## బకాయిలు చెల్లిస్తేనే 'గాంధీ'కి సామగ్రి సరఫరా

గాంధీ ఆసుపత్రి: గాంధీ ఆసుపత్రి నుంచి రావాల్సిన రూ.కోట్ల బకాయిలను చెల్లించని కారణంగా తాము వైద్య పరికరాలు, సామగ్రి సరఫరా చేయలేమని జంట నగరాల హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం వారు ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శోభకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.8 కోట్ల మేరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని, డీసెంట్రలైజ్డ్ బడ్జెట్‌లో రూ.10 కోట్ల మేరకు బకాయిలు ఉన్నాయని తెలియజేశారు. సామగ్రి కొనుగోలు చేసి ఆసుపత్రికి సరఫరా చేసే పరిస్థితిలో తాములేమని, అందువల్ల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు.



## సచివాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ శివానందం, పటాన్చెరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం సోదరిమణులకు దుస్తుల పంపిణీ నిర్వహించిన పావని రవీందర్

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ పావని రవీందర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరిమణులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై దుస్తులు పంపిణీ చేశారు. రంజాన్ మాసం సేవా భావానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రజల మధ్య సోదర భావం పెంపొందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్టేషనరీ కిట్ల పంపిణీ



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తన నిరంతర దాతృత్వ కార్యక్రమాలు, సమాజాభివృద్ధికి నిబద్ధతలో భాగంగా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇటీవల రుద్రారంలోని ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లను పంపిణీ చేసింది. గీతం విద్యార్థులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల అభ్యాసకుల విద్యా ప్రయాణానికి మద్దతు ఇవ్వడం, విద్యపై వారి ఆసక్తిని ప్రోత్సహించడం లక్ష్యంగా విద్యార్థులు వారికి అవసరమైన స్టేషనరీ సెట్లతో పాటు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఎస్టేట్ అధికారి డీవీఏ మోహన్ మార్గదర్శనం, పర్యవేక్షణలో 2013 నుంచి సంగారెడ్డి జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టేషనరీ కిట్లు, ఇతరత్రా విద్యా సహాయం చేస్తున్నారు. ఈ కిట్లను అందుకున్న పాఠశాల బాలలు ఎంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని వ్యక్తపరుస్తూ, ఫోటోలకు పోజులిచ్చారు. గీతం, అందులోని విద్యార్థులు ప్రదర్శించిన దాతృత్వం, సామాజిక బాధ్యతను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందించారు. వీడీసీ కోచ్ పార్థసారథి, ఇతర విద్యార్థి వాలంటీర్లతో కలిసి ఈ పంపిణీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా, తన చుట్టుపక్కల సమాజాలలో విద్యను పెంపొందించడానికి, బాలల మనస్సులను శక్తివంతం చేయడానికి గీతం తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూనే ఉంది.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**